క్లుప్తంగా

చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ



వినుకొండ(నూజెండ్ల): ఎన్నికల విధుల్లో భాగంగా నూజెండ్ల మండలం ముప్పరాజువారిపాలెం వద్ద చెక్‌పోస్టును రూరల్ సీఐ సుధాకర్, ఐనవోలు ఎస్ఐ లక్ష్మీ నారాయణరెడ్డిలు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రూ.50 వేలకు మించి నగదు, ఇతర వస్తువులు తరలించడం నేరమన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తరలించవల్సి వచ్చినట్లయితే సంబంధిత వస్తువులకు, నగదుకు ఆధారాలు, బిల్లులు చూపించాలని, లేనిపక్షంలో సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అడవి పేరంటాళ్ళమ్మకు రూ.4 లక్షల ఆదాయం

శావల్యాపురం: ఉగాది పర్వదినం సందర్భంగా మండలంలోని శానంపూడి శివారు గ్రామమైన బొందిలిపాలెం గ్రామంలో వేంచేసియున్న అడవి పేరంటాళ్లమ్మ అమ్మవారి దేవాలయానికి ఒక్కరోజు ఆదాయం రూ.4 లక్షల 15 వేల 890 రూపాయలు వచ్చినట్లు దేవాదాయ అధికారి పి.వెంకటరెడ్డి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా ఉగాది పండగ రోజున నిర్వహించే వేడుకలు సందర్భంగా హుండీ ఆదాయం రూ. ఒక లక్ష 46 వేల 606 రూపాయలు, విరాళాలు రూపంలో రూ, ఒక లక్ష 44 వేల 398, కొబ్బరి కాయలు బహిరంగ వేలంపాట ద్వారా రూ. 60 వేలు, కొబ్బరిచిప్పలు రూ.16,500, లడ్డూ రూ.32,500, చీరలు బహిరంగ వేలంపాట ద్వారా రూ.16 వేలు భక్తులు ద్వారా దేవాలయానికి ఆదాయం వచ్చినట్లు చెప్పారు. ఆయనతో పాటు దేవదాయ ట్రస్టు చైర్మన్ సోమేపల్లి వీరాంజనేయులు, దేవదాయ అధికారి అమ్మిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆలయ కమిటీ సభ్యులతో పాటు గ్రామ సర్పంచ్ చింతా విజయ్‌కుమార్ ఉన్నారు.

నేడు ఐదు గ్రామాల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రచారం

నాదెండ్ల: మండలంలోని ఐదు గ్రామాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నరసరావుపేట ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్, చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగమనోహర్‌నాయుడు ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు మద్దూరి కోటిరెడ్డి చెప్పారు. మధ్యాహ్నం 3 గంటలకు సాతులూరు, తూబాడు, చిరుమామిళ్ళ గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం, 5 గంటలకు జంగాలపల్లె, సంకురాత్రిపాడు గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి



నరసరావుపేట: పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పోటీచేస్తున్న డాక్టర్ పి.అనీల్ కుమార్ యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ డాక్టర్ గోపిరెడ్డి సతీమణి డాక్టర్ సుష్మితారెడ్డి బుధవారం రాత్రి, గురువారం పట్టణంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. రామిరెడ్డిపేట 21, 22, 24వార్డుల్లో ఎన్నికల ప్రచారం చేశారు. తొలుత శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఇంటికి, అపార్టుమెంట్లకు తిరిగి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహనరెడ్డి చేయాలని, పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ ఐబీసీ డైరక్టర్ కాకుమాను సదాశివరెడ్డి, సానికొమ్ము సుబ్బారెడ్డి, మారూరి శివారెడ్డి, పొలిమేర వెంకటరెడ్డి, కొండారెడ్డి, యల్లమందారెడ్డి, కరుణాకరరెడి పాల్గొన్నారు.

15న బీసీ గర్జన మహాసభ

వినుకొండ(నూజెండ్ల): వినుకొండలో బీసీ గర్జన మహాసభ ఈ నెల 15వ తేదీన నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ బీసీ నాయకులు తెలిపారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టణంలోని బొల్లా బ్రహ్మనాయుడు కన్వెన్షన్ హాల్‌లో సాయంత్రం 5గంటలకు గర్జన మహాసభ జరుగుతుందన్నారు. ఈ మహాసభకు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, వైఎస్సార్ సీపీ నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్‌యాదవ్, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణాయాదవ్, జిల్లా బీసీ నాయకులు సునీల్ యాదవ్‌లు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ బత్తుల వెంకటేశ్వర్లుయాదవ్, చిన్నతరహా పరిశ్రమల డైరెక్టర్ తలారి ఆంజనేయులు ఉన్నారు.

బీసీ గర్జనను విజయవంతం చేయండి

ఈపూరు: బడుగు, బలహీన వర్గాలకు ఎల్లప్పుడు అండగా ఉండేది వైఎస్సార్ సీపీ అని వైఎస్సార్ సీపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశం సునీల్‌యదవ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఈ నెల 15న వినుకొండలో జరుగు బీసీ గర్జన వాల్‌పోస్టర్‌ను స్థానిక బీసీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు ఎర్రయ్యయాదవ్, జానీయాదవ్, కొండలు, కాకనబోయిన శ్రీనివాసరావు, శాకమూరి బుచ్చయ్య, చిన్నబ్బాయి, బత్తుల రమేష్, యలమంద, కొండవర్జు నాగేశ్వరరావు, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

సోదర భావానికి ప్రతీక రంజాన్

- ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి
- ఘనంగా రంజాన్ వేడుకలు
- వేర్వేరు ప్రాంతాల్లో ముస్లింలు సామూహిక ప్రార్థనలు



నరసరావుపేటలో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



వినుకొండలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బొల్లా

నరసరావుపేట ఈస్ట్: సమానత్వం, దాతృత్వం, సోదర భావానికి ప్రతీక రంజాన్ అని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పవిత్ర రంజాన్ పర్వదినాన్ని గురువారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ప్రకాష్‌నగర్‌లోని ఈద్గా మైదానంలో నిర్వహించిన రంజాన్ సామూహిక నమాజ్ ప్రార్థనల్లో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మహ్మద్ ప్రవక్త బోధనలు మానవాళికి ఆచరణీయమన్నారు. తోటివారిని సోదర సమానంగా భావించి ప్రేమించాలని ప్రవక్త బోధించారని వివరించారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డితో పాటు పల్నాడుజిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మిట్టపల్లి రమేష్, షేక్.ఖాజావలి తదితరులు పాల్గొన్నారు. శ్రీరాంపురం జామియా మసీద్ పేష్ ఇమామ్ షాహీద్ రజా ఆధ్వర్యంలో ఈద్గా మైదానంలో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు.

శావల్యాపురంలో...

శావల్యాపురం: మండలంలో కారుమంచి, వేల్పూరు, పోట్లూరు, మతుకుమల్లి, శావల్యాపురం, తదితర గ్రామాల్లో రంజాన్ పర్వదిన వేడుకలు ముస్లిం సోదరులు గురువారం ఘనంగా నిర్వహించారు. పవిత్ర రంజాన్ మాసంలో 30 రోజుల పాటు మహిళలు, ముస్లిం సోదరులు కఠిన నియమాలతో ఉపవాస దీక్షలు చేశారు. రంజాన్ నెలలో ప్రతిరోజు ఐదుసార్లు నమాజ్ కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లజాము నుంచి సూర్యుడు అస్తమించే వరకు ఎటువంటి ఘన, ద్రవ పదార్థాలు తీసుకోకుండా కఠిన నియమ నిబంధలనతో రంజాన్ ఉపవాసాలు నేటి వరకు ఆచరిస్తారు. మసీదుల్లో అందరు భక్తిభావంతో సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని అనంతరం రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి ఆనందంగా రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పేదలకు సేవా కార్యాక్రమాలు చేపట్టటం మిఠాయిలు పంపిణీ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. మసీదులను



బోయపాలెంలో ఈద్గావద్ద సామూహిక ప్రార్థన అనంతరం దువా చేస్తున్న ముస్లింలు

విద్యుత్‌కాంతులతో ముస్తాబు చేశారు. శావల్యాపురంలోని బిలాల్ మసీద్‌లో మతపెద్ద అబ్దుల్ రహీమ్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేపట్టి రంజాన్ విశిష్టత గురించి తెలియజేశారు.

వినుకొండలో...

వినుకొండ(నూజెండ్ల): పవిత్ర రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తిమ్మాయపాలెం రోడ్డులో గల ఈద్గా వద్ద ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ నియోజకవర్గంలోని ముస్లిం సోదర, సోదరీమనులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అల్లాహ్ దీవెనలతో రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలకు, ప్రపంచ మానవాళికి సకల శుభాలు కలగాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదర, సోదరీమణులంతా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో నిష్టగా అల్లాహ్‌ను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారన్నారు. అల్లాహ్ రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారని, ప్రతిఒక్కరూ ఫిత్రా, జకాత్ రూపంలో ఉన్న దానిలో ఎంతో కొంత దానధర్మాలు చేస్తారని, సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారని ఎమ్మెల్యే అన్నారు. అలాగే మైనార్టీల బంధువు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని గుర్తు చేశారు. ఆయనతో పాటు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిలకలూరిపేటలో...

చిలకలూరిపేట: నెలరోజుల ఉపవాస దీక్షల అనంతరం ముస్లింలు రంజాన్ పండుగను గురువారం ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాలు, గ్రామాల నుంచి తరలి వచ్చిన ముస్లింలు అడ్డరోడ్డు సెంటర్‌లో ఉన్న ఈద్గా మైదానంలో సామూహిక ప్రార్థనలు చేశారు. రంజాన్ సందేశాన్ని ముఫ్తి ఖలీల్ ఖాన్ వినిపించారు. సర్వమానవాళి సుఖసంతోషాలతో ఉండాలన్న ముఖ్య ఉద్దేశమే రంజాన్ అని తెలిపారు. పొరుగువారి ఆనందాన్ని, వారి సౌఖ్యాన్ని ఆకాంక్షించి వారికి సహాయ పడటం, నిరుపేదలకు దానధర్మాలు చేయటంలోనే ఆనందం దాగి ఉందన్న విషయాన్ని రంజాన్ పండుగ గుర్తు చేస్తుందన్నారు. ప్రేమ, కరుణ, జాలి, సహనం త్యాగం, పరోపకారం, మానవ సమానతాన్ని రంజాన్ విశద పరుస్తుందన్నారు. ముఫ్తి పఠాన్ అనస్‌ఖాన్ నమాజ్ చదివించి, ప్రత్యేక ప్రార్థన చేయించారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కులమతాలకు అతీతంగా పలువురు ఈద్గావద్దకు తరలివచ్చి ముస్లింసహోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా అంజుమన్ ఇస్లామియా కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసింది.

రొంపిచర్లలో...

రొంపిచర్ల : మండలంలో గురువారం రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. నెల రోజులు కఠిన ఉపవాస దీక్షల అనంతరం ఈ పండుగను వైభవంగా నిర్వహించుకున్నారు. మండలంలో అన్ని గ్రామాలలో గల మసీదులను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ముస్లిం సోదరులు ఒకరికొకరు ఈద్ ముబారక్ చెప్పుకొని ఆలింగనము చేసుకొన్నారు. మండలంలో గోగులపాడు, అలవాల, విప్పర్లపల్లి, మునమాక, అన్నవరం, రొంపిచర్ల, సంతగుడిపాడు, కర్లకుంట, బుచ్చిపాపన్నపాలెం, విప్పర్ల, కొత్తపల్లి, ఎడ్వర్డ్ పేట తదితర గ్రామాలలో గల ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు చేశారు. ముస్లిం పెద్దలు ఈ పండుగ విశిష్టత గురించి వివరించారు. అనంతరం పేదలకు తమకు తోచిన విధంగా దానధర్మాలు చేశారు.

నాదెండ్లలో...

నాదెండ్ల: కరుణ, త్యాగం, దాతృత్వానికి ప్రతీక రంజాన్ పండుగను ముస్లిం సోదరులు గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉదయాన్నే ఈద్గాల వద్ద ప్రత్యేక నమాజ్ ఆచరించారు. ముస్లిం పెద్దలు రంజాన్ సందేశాన్ని వినిపించారు. సర్వమానవాళి శాంతిని ఆకాంక్షిస్తూ ప్రార్థించారు. గణపవరంలోని కాపూరు డొంకలో ఈద్గా వద్ద జరిగిన నమాజ్‌ను ఇమామ్ సర్ఫరాజ్ చేయించారు. చందవరంలో అబ్దుల్‌హఫీజ్ నమాజ్ చదివించి, అనంతరం దుఆ పఠించారు.

ఆనందోత్సవాలతో ఈదుల్ ఫితర్

యడ్లపాడు: పవిత్ర రంజాన్ పర్వదినాన్ని గురువారం ముస్లింలు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు బూనిన వారంతా బుధవారం రాత్రితో దీక్షల్ని విరమించారు. ప్రతిరోజు రాత్రివేళల్లో తరవీహ్ నమాజులు కూడా ముగిశాయి. చంద్రోదయం కనిపించగానే గురువారం ఉదయం పండుగ నిర్వహించుకోవాలంటూ మతపెద్దలు మసీదుల్లో ప్రకటించారు. ఉదయం 9.30 గంటలకు మండలంలోని యడ్లపాడు, బోయపాలెం, కారుచోల గ్రామాల్లో ఈద్గాల వద్ద, వంకాయలపాడు, కొండవీడు, సొలస, లింగారావుపాలెం గ్రామాల్లో స్థానికంగా ఉన్న మసీదుల్లో రంజాన్ సామూహిక నమాజును పఠించారు. దానం, దాతృత్వం, దయాగుణం, త్యాగనిరతికి, పవిత్రతకు రంజాన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు.



శావల్యాపురం మసీదులో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లిం సోదరులు



చిలకలూరిపేట ఈద్గావద్ద నమాజు చేస్తున్న ముస్లింలు



గణపవరం ఈద్గా వద్ద నమాజ్ ఆచరిస్తున్న ముస్లింలు

గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావుపూలే

- ఘనంగా పూలే జయంతి
- నివాళులర్పించిన నేతలు, వేర్వేరు సంఘాల అధిపతులు



వినుకొండలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బొల్లా



చిలకలూరిపేటలో నివాళులు అర్పిస్తున్న కావటి

వినుకొండ(నూజెండ్ల): సామాజిక అసమానతలపై పోరాటం చేసిన సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావుపూలే అందరికి ఆదర్శప్రాయుడని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి, బాలికా విద్యను ప్రోత్సహిస్తూ, అంటరానితనం, కులవివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్పవ్యక్తి జ్యోతిరావు పూలే అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా వైఎస్సార్ సీపీ అధినేత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి బీసీలకు చట్టసభలతో పాటు అనేక పదవుల్లో ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో బీసీలంతా ఐక్యతగా ఉండి పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిలకలూరిపేటలో...

చిలకలూరిపేట: దేశాన్ని పట్టిపీడిస్తున్న సామాజిక రుగ్మతలపై పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావుపూలే అని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు చెప్పారు. పట్టణంలోని బ్యాంకు కాలనీలో ఉన్న పార్టీ ఎన్నికల కార్యాలయంలో జ్యోతిరావుపూలే జయంతిని గురువారం నిర్వహించారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొంటు శ్రీనివాసరెడ్డి, మాజీ చైర్మన్ బొల్లెద్దు చిన్నా, నాదెండ్ల జెడ్పీటీసీ సభ్యుడు కాట్రగడ్డ మస్తాన్‌రావు, సొసైటీ చైర్మన్ మంగు ఏడుకొండలు, నాయకులు మారుబోయిన నాగరాజు, నకరికంటి శ్రీకాంత్, తాళ్ల అంజిరెడ్డి, అన్నపరెడ్డి ఈశ్వర్, ఇమ్మడి పవన్, సాపా సైదావలి పాల్గొన్నారు.

గొప్పవ్యక్తి జ్యోతీరావు పూలే

నరసరావుపేట: దేశంలో మహిళల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించిన గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతీరావు పూలే అని ముదిరాజు కార్పొరేషన్ డైరెక్టర్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఇయం.స్వామి పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చింతిరాల మీరయ్య ఆధ్వర్యంలో పల్నాడు రోడ్డులోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రమణారావు, ఎన్ మధు, ఆదినారాయణ పాల్గొన్నారు.

బీసీ సంఘాల ఆధ్వర్యంలో...

పట్టణ బీసీ సంఘాల ఆధ్వర్యంలో పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పల్నాడు రోడ్డులోని విగ్రహంకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆంధ్రప్రదేశ్ బీసీ వెల్ఫేర్ జెఏసి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి శ్రీనివాస్ సింగ్, సీనియర్ నాయకులు బోయిన సుబ్బారావు, గాడిలి సాంబశివరావు, డి.కె ఖాసీం పీరా, జోగేశ్వర బాబు, లాటిక రాంబాబు, బీఎస్‌కే రాజు, బొందిలి సీతారామ సింగ్, శివ తదితరులు పాల్గొన్నారు.

మాలమహానాడు ఆధ్వర్యంలో...

పూలే జయంతి సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డా గోదాజాన్‌పాల్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నియోజకవర్గ నరసరావుపేట వర్కింగ్ అధ్యక్షులు జై రావు, జన జాగృతి మహిళా మండలి అధ్యక్షురాలు పిడతల రమాదేవి, రేపూడి కుమారి, జంగా జోజియా, చావా వెంకటేశ్వర్లు, గోదా నీలాంబరం, దావులూరి ప్రదీప్, జాన్, నారాయణ పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...

దేశంలో తొలి సామాజిక ఉద్యమకారులు, సమాజంలో కులవ్యవక్షత, అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు హక్కులు, మహిళలకు విద్య అవకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని బీసీ సంక్షేమసంఘ జిల్లా అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను అన్నారు. కులనిర్మూలనా పోరాట సమితి ఉమ్మడి గుంటూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్‌జీఓ హోంలో పూలే, అంబేడ్కర్ జయంతి సభను నిర్వహించారు.

వైఎస్సార్ సీపీలోకి భారీగా చేరికలు

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం నందు వినుకొండ మండలం విఠంరాజుపల్లి గ్రామం నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలకు చెందిన 50 కుటుంబాలు, నూజెండ్ల మండలం జంగాలపల్లి ఎస్సీ కాలనీ నుంచి 20 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలోకి చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ద్వారా చేస్తున్న అభివృద్ధిని చూసి, నియోజకవర్గంలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధిని అందిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పాలనకు ఆకర్షితులై పార్టీలోకి చేరామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీలో చేరిన వారందరినీ వైఎస్సార్ సీపీ కుటుంబసభ్యులుగా చూస్తామని, రానున్న రోజుల్లో పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతిఒక్కరికీ వారి బ్యాంక్ ఖాతాల్లోనే సంక్షేమ పథకాల నగదు జమ చేయడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా అనిల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన విఠంరాజుపల్లి గ్రామస్తులతో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



జంగాలపల్లి ఎస్సీ కాలనీవాసులను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు

నందికుంట విఘ్నేశ్వరుడికి రూ.55,367 ఆదాయం

నాదెండ్ల: గణపవరం–నాదెండ్ల డొంక రోడ్డులో కొలువైయున్న చారిత్రాత్మక ఆలయం శ్రీ నందికుంట విఘ్నేశ్వరస్వామి దేవస్థానంలో హుండీ కానుకల లెక్కింపు నిర్వహించారు. దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ కె.మంజూష, ఈవో ఎన్ తులసీదాస్, త్రిపురారెడ్డి, గ్రామ పెద్దలు, పూజారి ఇర్లపాటి వాసుతో కలిసి హుండీ ఆదాయం లెక్కించారు. ఉగాది సందర్భంగా విరాళాల రూపంలో రూ.13,683లు రాగా, మార్చి 19 నుంచి ఉగాది రోజు వరకూ హుండీ ఆదాయం రూ.41,684లు రాగా, మొత్తం రూ.55,367లు సమకూరింది.

అవసరమైన చోట నూతన డ్రైయిన్ నిర్మాణాలు చేపడతాం

- ఇంజినీరింగ్ అధికారులకు సూచించిన మున్సిపల్ కమిషనర్
- పట్టణంలోని 15, 17వార్డుల్లో పర్యటన



వార్డుల్లో స్థానికులతో మాట్లాడుతున్న కమిషనరు

నరసరావుపేట: మురుగు నీరు సక్రమంగా పారే విధంగా అవసరమైన చోట డ్రెయిన్ల నిర్మాణాలను చేపడతామని మున్సిపల్ కమిషనర్ చింతా రవిచంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం 15వ వార్డు కొండలరావుపేట, 17వ వార్డు వరవకట్ట పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. అక్కడ ప్రజలను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తమకు డ్రెయిజీ సమస్య ఉందని, కాలువలలో నీరు పారడకుండా వెనక్కి వస్తున్నాయని, కాలువలు కూడా పాడైపోవడం వలన నీరు బయటకు వస్తుందని తెలిపారు. మంచినీరు కూడా ఎక్కువ వచ్చే విధంగా చూడాలని కోరారు. దీనిపై నూతన కాలువల నిర్మాణానికి కావాల్సిన ప్రణాళికలను రూపొందించాలని, కాలువలలో నీరు పారడానికి ఏమైనా డ్రైన్ ఎత్తు చేయాల్సి ఉంటే చేయాలని, కాలువలు ప్రత్యేక డ్రైవ్ ద్వారా శుభ్రం చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని శానిటేషన్ అధికారులకు ఆదేశించారు. వార్డు ప్రజలతో మాట్లాడుతూ పురపాలక సంఘం రోడ్లు, కాలువలు నిర్మించింది ప్రజలు నడవడానికేకాని ఇంట్లో వస్తువులు పెట్టుకోవడానికి కాదని సూచించారు.

మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

శావల్యాపురం: మండలంలోని బొందిలిపాలెం గ్రామంలో మహిళ మెడలో బంగారపు గొలుసు అపహరించిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం గ్రామంలో రామాలయం సమీపంలో నివాసం ఉంటున్న పసుమర్తి వెంకట్రావు ఆయన భార్య యశోద వేసవికాలం కావటం చేత బుధవారం రాత్రి తలుపులు తీసి ఇంటి లోపల రెండవ గదిలో నిద్రిస్తున్నారు. ఈక్రమంలో అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి యశోద మెడలో ఉన్న 3 సవర్లు బంగారు గొలుసు లాక్కుని పరారయ్యారు. నిద్ర మత్తులో ఉన్న యశోద తన మెడలోని బంగారు గొలుసు అపహరణకు గురైందని గుర్తించి తన మంచం పక్కనే ఉన్న భర్తకు విషయాన్ని చెప్పింది. సత్వరమే చుట్టు పక్కల వెతికినా ఫలితం లేకపోవటంతో గురువారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చల్లా సురేష్ తెలిపారు.

నాటక రంగ అభివృద్ధికి 7జీ పరిషత్‌లు కృషి



యడ్లపాడు: 'వేదిక' (తెలుగు నాటక పరిషత్తుల సమ్మేళనం ద్వారా ఏడు కళా పరిషత్‌లు ఒకేమాట.. ఒకే బాటగా కొనసాగుతాయని సంస్థ చైర్మన్ డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు చెప్పారు. రంగస్థల కళలకు పూర్వవైభవాన్ని తీసుకువచ్చేందుకు ఏర్పడిన వేదిక సభ్యుల్ని ఆయన సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రచయితల్ని ప్రోత్సహించడం.. కొత్త దర్శకులను అందించడం.. నూతన కళాకారుల్ని తయారు చేయడం.. సామాజిక సమస్యలపై అవగాహన కల్పించే రచనల్ని ప్రేక్షకులకు చేరువచేసి రంగస్థలానికి పూర్వ వైభవాన్ని తెచ్చేందుకు వేదిక కృషి చేస్తుందన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 7 కళాపరిషత్‌ల కలయికతో అణగారుతున్న నాటకరంగాన్ని అభివృద్ధి చేసేందుకు సమైక్యంగా ముందడుగు వేస్తున్నట్లు వెల్లడించారు. ఈనేపథ్యంలో కొండవీటి కళాపరిషత్, పుచ్చలపల్లి సుందరయ్య నాటకోత్సవ పరిషత్, ఎన్టీఆర్ కళాపరిషత్, కల్లూరి నాగేశ్వరరావు కళాపరిషత్, శ్రీకారం రోటరీ కళాపరిషత్, లలిత కళానికేతన్, శ్రీకళానికేతన్ సమిష్టగా పోటీల నిర్వహణ చేసేందుకు ప్రణాళిక చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు, డిప్యూటీ చైర్మన్ చిట్టినేని సాయిబాబు, ప్రధాన కార్యదర్శి జేవీ మోహన్‌రావు, కార్యదర్శి కట్టా శ్రీహరిరావు, కోశాధికారి జి పాండురంగారావు, సంయుక్త కార్యదర్శి పోపూరి నాగేశ్వరరావులను వేదిక చైర్మన్ డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబులకు జ్ఞాపికలనిచ్చి సత్కరించారు.

కేఎన్‌పీఏస్ పోరాటాలను బలోపేతం చేయాలి

కుల నిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కృష్ణ
కేఎన్‌పీఎస్ ఆధ్వర్యంలో జయంతోత్సవాలు



మాట్లాడుతున్న కృష్ణ

నరసరావుపేట: మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతోత్సవాల స్ఫూర్తితో కులనిర్మూలనా పోరాటాలను బలోపేతం చేయాలని కులనిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ అన్నారు. కులనిర్మూలనా పోరాట సమితి (కేఎన్‌పీఎస్) ఉమ్మడి గుంటూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎన్‌జీవో హోమ్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే, అంబేడ్కర్ జయంతి సభను నిర్వహించారు. జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు గొల్లపూడి చిన్న ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సభలో కృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు తెగనమ్మడానికి సిద్ధంగా' ఉన్న పాలక, ప్రతిపక్ష పార్టీల నాయకులు గెలుపే లక్ష్యంగా సార్వత్రిక ఎన్నికలకు సంసిద్ధమయ్యారన్నారు.

ఈ ఎన్నికల్లో చావో రేవో తేల్చుకునేందుకు సిద్ధపడుతున్న రాజకీయ రక్తక్రీడల్లో దళిత పీడిత కులాల ప్రజలు బలిపశువులు కావొద్దని విజ్ఞప్తి చేశారు. ముదిరాజు కార్పొరేషన్ డైరక్టర్, సీనియర్ నాయకులు ఇయం.స్వామి మాస్టారు, ప్రముఖ న్యాయవాది హరీష్ కుమార్, ప్రగతిశీల కార్మిక సమాఖ్య జిల్లా కమిటీ సభ్యులు కంబాల ఏడుకొండలు, కేఎస్‌పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి జక్కా బ్రహ్మయ్య పాల్గొన్నారు.